తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

బోర్లు, చేతిపంపులను మరమ్మతు చేయించాలి ■ కలెక్టర్ భవేశ్ మిశ్రా

మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, మార్చి 22: వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, మండలాల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బోర్లు, చేతిపంపులను మరమ్మతులు చేయించాలన్నారు. తాగునీరు వృథా కాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, పైపులైన్ లీకేజీలను అరికట్టాలన్నారు. అధికారులు ట్యాంకులను క్లీన్ చేయించి, స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాలని, గ్రామాల్లో నీటి సమస్య ఏర్పడితే పంచాయతీ సెక్రటరీ, ఎంపీవో, ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగునీటి వృథాను అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, జిల్లా ఉద్యానవన అధికారి సంజీవరావు, మత్స్యశాఖ అధికారి అవినాశ్ పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ చోరీ దుండగులను అరెస్ట్ చేయాలి

వెంకటాపూర్, మార్చి 22: చాకలి ఐలమ్మ విగ్రహాన్ని చోరీ చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ వైస్ చైర్మన్, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్డేపల్లి సారంగపాణి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మల్కాజ్‌గిరిలోని జ్యోతినగర్ దోబిఘాట్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులను దొంగిలించారని, వారిని అరెస్ట్ చేసి ఐలమ్మ విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రజక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.

నీటి కొరతను నివారించాలి

ఏటూరునాగారం, మార్చి 22: నీటి కొరతకు ప్రధాన కారణం మానవుడేనని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్న అన్నారు. వరల్డ్ వాటర్ డే సందర్భంగా కళాశాలలో కెమిస్ట్రీ, ఎకనమిక్స్ డిపార్ట్‌మెంట్ల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసిన తప్పిదాల వల్లే తాగునీరు కలుషితమై మానవుడు అనేక రోగాల వ్యాధుల పడుతున్నాడని పేర్కొన్నారు. అడవులను నరకకుండా, సామాజిక అడవులను పెంచాలన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరమైన పనిముట్లను ఉపయోగించుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు, వాటర్ షెడ్ల ద్వారా నీటిని భూమిలో ఇంకేలా చేయాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, అధ్యాపకులు విజయలక్ష్మి, రమేశ్‌కుమార్, రేణుక, నవీ న్, వెంకటయ్య, ఫాతిమా, జ్యోతి, సంపత్, శ్రీధర్, రమేశ్, సురేశ్ పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవు

గోవిందరావుపేట, మార్చి 22: పొలాలు, అడవుల్లో విద్యుత్ తీగలు అమర్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పస్రా ఎస్సై కమలాకర్ హెచ్చరించారు. మండలంలోని రంగాపూర్‌లో గ్రామస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కొందరు తమ పొలాలకు రక్షణ కోసం, వన్యప్రాణులను వేటాడేందుకు కరెంట్ తీగలు, ఉచ్చులు అమర్చుతున్నారని, దీంతో ప్రజలు మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్సై పరిశీలించారు.

గారెపల్లి పీఏసీఎస్ అవిశ్వాసానికి హైకోర్టు అనుమతి

కాటారం, మార్చి 22: గారెపల్లి(కే) పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి హైకోర్టు అనుమతి ఇచ్చినట్లు పీఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల11న అవిశ్వాస తీర్మానం కోసం డీసీవో పాలకవర్గ సమావేశం ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా సమావేశం ఏర్పాటును రద్దు చేస్తూ కోర్టు ఇంటీరియం సస్పెన్షన్ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై కొందరు డైరెక్టర్లతో పాటు సహకార శాఖ అధికారులు హైకోర్టులో ఈనెల 20న గత ఉత్తర్వులను సవరించాలని కోరారు. దీంతో హైకోర్టు అవిశ్వాస తీర్మానం నిర్వహించుకోవచ్చని, తుది ఫలితాలు మాత్రం వెల్లడించొద్దని తెలిపిందని, ఏప్రిల్ 24కు కేసు వాయిదా వేసిందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **ADELLY SURESH, S/o. ADELLY SANJEEVAIAH** (Old Name), R/o. H.No. 1-02, Regonda Village & Mandal, Jayashankar Bhupalpally Dist.- 506348, T.S., India, have Changed My Name from **ADELLY SURESH** to **ADELLY SURESH REDDY, S/O. ADELLY SANJEEVAREDDY** (New Name), in all my Records. NTW-00

CHANGE OF NAME

★I, **ADELLY SANJEEVAIAH, S/o. ADELLY NARSIMHA REDDY** (Old Name), R/o. H.No. 1-02, Regonda Village & Mandal, Jayashankar Bhupalpally Dist.- 506348, T.S., India. have Changed My name from: **ADELLY SANJEEVAIAH** to **ADELLY SANJEEVA REDDY, S/O. ADELLY NARSIMHA REDDY** (New Name), in all my Records. NTW-00

CHANGE OF NAME

★I, **ZUBEIDA BEGUM, W/O. MOHAMMAD KHAJA MOINUDDIN**, R/o. H.No. 20-11-161, Hussenialam, Middile Fort, Warangal, T.S.- 506002, India. have Changed My Name to **ZUBEDA BEGUM** and solemnly declare. NTW-00

WANTED

jobs Apply Now!

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523. NTW-321500

ఉచిత వైద్య శిబిరం

★మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగనంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546. NTW-322934

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ।। AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ప్రగళ్లపల్లిలో సైడ్‌బర్మ్‌లు లేని సీసీ రోడ్డు

గణపురం సైడ్ బర్మ్‌లు లేక ప్రమాదకరంగా ఉన్న సీసీ రోడ్డు

ప్రమాదకరంగా సీసీ రోడ్లు

- ఇరువైపులా లేని సైడ్‌బర్మ్‌లు
- వాహనాలు దిగేటప్పుడు ఇబ్బందులు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ లోపం

వాజేడు, మార్చి 22 : మండలంలోని మురుమురు గ్రామ పంచాయతీ అరుణాచలపురం, మొట్లగూడెం, ప్రగళ్లపల్లి, బొల్లారం, గణపురం గ్రామాల్లో సీసీ రోడ్లకు ఇరువైపులా సైడ్‌బర్మ్‌లు లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. సీసీ రోడ్లు నిర్మించిన వెంటనే కాంట్రాక్టర్ మట్టితో సైడ్‌బర్మ్‌లు పోయాల్సి ఉంటుంది. కానీ ఏడాది గడుస్తున్నా నిర్లక్ష్యం వహిస్తున్నాడు. అయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు బిల్లులు చెల్లింపులు చెల్లించారు. సదరు కాంట్రాక్టర్ మండలంలో ఎక్కడ సీసీ రోడ్డు వేసినా సైడ్‌బర్మ్స్ పోయకపోయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. సిమెంట్ రహదారిపై వెళ్లే వాహనదారులను కిందికి దింపే సమయంలో సైడ్‌బర్మ్‌లు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అధికారుల తీరుపై వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పీఆర్ ఏఈ నాలుగేళ్లుగా ఇన్‌చార్జే..

వెంకటాపురం మండలానికి చెందిన పీఆర్ఏఈకి వాజేడు మండలం ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించగా, మూడేళ్లకు పైగా ఆయనే కొనసాగుతున్నారు. రెగ్యులర్ ఏఈని నియమించకపోవడంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించలేకపోతున్నారు. పనులు సాఫీగా సాగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో వాటి నాణ్యత లోపించి ప్రజలకు శాపంగా మారింది. గురువారం మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్ ఇలాత్రిపాఠిని మండలానికి రెగ్యులర్ పీఆర్ఏఈ నియమించాలని ఎంపీడీవో విజయ కోరారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలానికి రెగ్యులర్ పీఆర్ ఏఈని నియమించి సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత, సైడ్‌బర్మ్‌లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి

సంకల్ప పత్రాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మంగపేట, మార్చి 22: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రలోభాలకు గురవకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని రాజుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రావుల భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. కులం, మతం, ప్రాంత, భాష ఇతర ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేస్తామని రాసిన సంకల్ప పత్రాలను పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు పంపి వాటిపై వారి సంతకాలు తీసుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పత్రాలను పాఠశాలలో ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా వంద శాతం పోలింగ్ అయ్యేలా చైతన్య పరిచేందుకే ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బానోత్ బాలాజీ, పాయం వీరనారాయణ, జమున, రాజ్యలక్ష్మి, పావని, పద్మ, మహాదేవి, పటాన్ ఆస్మా, లావణ్య, లక్ష్మీనారాయణ, ప్రవంతి, రాచమల్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి యువతి ఆత్మహత్య

చిట్యాల, మార్చి 22: పురుగుల మందు తాగి ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన కాల్వపల్లిలో జరిగింది. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బీముని నరసింహులు చిన్నకూతురు వైష్ణవి(19) బెల్లంపల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సెకండియర్ చదువుతున్నది. కళాశాలలో మిత్రుడి బర్త్ డే వేడుకల్లో పాల్గొనగా కళాశాల హెచ్ ఓడీ ఆమె తండ్రికి ఫోన్‌లో చెప్పి ఇంటికి పంపాడు. మరుసటి రోజు ఈ నెల 17న అనారోగ్యానికి గురి కాగా హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ఇంటికి తిరిగి వస్తుండగా పురుగుల మందు తెచ్చుకొని అదేరోజు రాత్రి తాగింది. ఆ తర్వాత కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ 21న రాత్రి మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గోదావరి పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రత

మహదేవపూర్, మార్చి 22: గోదావరి పరివాహక ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి జిల్లా ఓఎస్‌డీ భుజంగరావు తెలిపారు. మండలంలో శుక్రవారం కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డితో కలిసి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసులకు పలు సూచనలు చేశారు. మండలంలోని మేడిగడ్డ బరాజ్ వద్ద సీఆర్‌పీఎఫ్ క్యాంప్ బలగాలతో మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణ చేపట్టిన చర్యలపై చర్చించారు. ఎస్సై ప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.

చాక్‌పీస్‌పై ఐపీఎల్ కప్ నమూనా

చాక్‌పీస్‌తో తయారు చేసిన మైక్రో ఐపీఎల్ కప్

కాటారం, మార్చి 22: కాటారం గిరిజన గురుకుల కళాశాల చిత్రకళా ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ అద్భుత కళారూపాన్ని సృష్టించాడు. 17వ ఐపీఎల్ క్రికెట్ పోటీ లు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం చాక్‌పీస్‌పై 3.5 సెంటీమీటర్ల ఎత్తు 1.5 సెంటీమీటర్ల వెడల్పులో ఐపీఎల్ కప్ నమూనాను సుమారు 4 గంటల పాటు శ్రమించి గుండు పిన్ను సాయంతో చెక్కాడు. చైనా మట్టితో 3.2 సెంటీమీటర్ల ఎత్తు 2 సెంటీమీటర్ల వెడల్పుతో సుమారు 3 గంటలు శ్రమించి క్లే స్కల్పరింగ్ ఆర్ట్ ద్వారా తయారు చేసి క్రికెట్ అభిమానుల మన్ననలు పొందారు. రజనీకాంత్ సూక్ష్మ కళా ప్రతిభను ప్రిన్సిపాల్ జేకే బుచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, తోటి అధ్యాపకులు అభినందించారు.

టెన్త్ పేపర్ లీకైందని..

■ పుకార్లు వ్యాప్తి చేసిన వ్యక్తిపై కేసు ■ ఎస్సై వెంకటేశ్వర్

ములుగు, మార్చి 22 (నమస్తే తెలంగాణ): టెన్త్ పేపర్ లీకైనట్లు పుకార్లు వ్యాప్తి చేసిన వ్యక్తిపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎస్సై వెంకటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడు కుమ్మరి సాగర్ టెన్త్ పేపర్ లీకైనట్లు తెలిసిందని గురువారం సమాచారం ఇచ్చాడు. దీంతో జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోనిస్, అరవింద పైవేట్ పాఠశాలల్లో తనిఖీలు చేయగా ఆధారాలు లభించకపోవడంతో పుకారుగా తేలింది. దీంతో సుమోటోగా సాగర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సున్నితమైన పదో తరగతి పరీక్షల విషయంలో పుకార్లు వ్యాపింపజేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

చికిత్స పొందుతూ కూలీ మృతి

కాటారం, మార్చి 22: మండలంలోని గంటగూడానికి చెందిన కూలీ ట్రాలీ ఆటో నుంచి పడి గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సమ్మక్క ఈనెల 18న మిర్చి ఏరడానికి కూలీలతో కలిసి ట్రాలీ ఆటోలో మహదేవపూర్‌కు వెళ్తోంది. నస్తూర్‌పల్లి సమీపంలో కూలీల్లో ఒకరు వాంతి వస్తోందని, ఆటో ఆపాలంటూ కేకలు వేసింది. దీంతో ఆటోడ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. ఆటో వెనుక గొలుసు పట్టుకొని కూర్చున్న సమ్మక్క జారి కింద పడింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో 108లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి భర్త రమేశ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

టీచర్ల గైర్హాజరుపై ఫిర్యాదు

కన్నాయిగూడెం, మార్చి 22: మండలంలోని లక్ష్మీపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు హాజరుకావడం లేదని గ్రామస్తులు శుక్రవారం కాంప్లెక్స్ హెచ్ఎం స్వరూపకు ఫిర్యాదు చేశారు. హెచ్ఎం పాఠశాలను తనిఖీకి రాగా గ్రామస్తులు చేరుకొని తెలియజేశారు. ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నా రోజూ ఒక్కరు మాత్రమే వస్తున్నారని, నెలకు 15 రోజులు రాకున్నా వస్తున్నట్లు హాజరు వేసుకుంటున్నారని తెలిపారు. దీనిపై రాతపూర్వకంగా ఎచ్ఎంకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె స్పందించి ఎంఈవో, డీఈవోకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. ఫిర్యాదు చేసిన వారిలో రామానుజం సాయి, నామని తిరుపతి, శివ, ఎస్ఎంసీ చైర్మన్ బోస్ ఉన్నారు. హెచ్ఎంను వివరణ కోరగా పాఠశాల తనిఖీకి వెళ్లినప్పుడు ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని, మిగతా ఇద్దరికి రిజిస్టర్‌లో సీఏలు వేసినట్లు తెలిపారు.

వైభవంగా సుదర్శన చక్ర ప్రతిష్ఠాపన

ఏటూరునాగారం, మార్చి 22: మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో శుక్రవారం ఆలయ శిఖర సుదర్శన చక్ర పునఃప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమం, బలిహరణ కార్యక్రమాలను వేద పండితులు చేపట్టారు. గోపుర శిఖరంపై సుదర్శన చక్రాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం మహా అన్నదానం చేయగా, సుమారు 2వేల మంది పాల్గొన్నారు. కాగా పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలోని శ్రీకృష్ణుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. అర్చకులు హయగ్రీవాచారి, మురళీమోహన్, మణిశర్మ, నాగేశ్వర్‌రావుశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేశ్, నిర్వాహకులు అలువాల శ్రీనివాస్, దీన బాంధవస్వామి, కత్తెర శ్రీనువాస్, పోగుల లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు, కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, ఎర్రబెల్లి మనోజ్ పాల్గొన్నారు. కాగా, మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి సీతక్క కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, అయూబ్, వావిలాల ఎల్లయ్య, వీసం నర్సయ్య, ఈ మనోజ్ పాల్గొన్నారు.

సుదర్శనచక్ర ప్రతిష్ఠాపన చేస్తున్న నిర్వాహకులు

కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలి

కన్నాయిగూడెం : మంత్రి సీతక్క శుక్రవారం మండలంలోని ఏటూర్ నుంచి ముప్పనపల్లి వరకు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ ర్యాలీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముప్పనపల్లి బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అఫ్సర్‌పాషా, ఇర్సవడ్ల వెంకన్న, రాజేందర్‌గౌడ్, జాడి రాంబాబు, తాటి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌పై అవగాహన ఉండాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు రూరల్, మార్చి 22: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా ఎన్నికల ప్రచారం చేసుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ములుగు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, రాజకీయ పార్టీల నాయకులు పోరిక గోవింద్‌నాయక్, బొమ్మకంటి రమేశ్, మహేందర్ ఉన్నారు.

ములుగు రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

తాడ్వాయి : వేసవినిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం తాగునీటి సరఫరాపై అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి మండల స్థాయి సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నీటి ఇబ్బందులు ఉన్న గ్రామాలను గుర్తించాలన్నారు. అవసరమైన గ్రామాల్లో చేతిపంపులను మరమ్మతు చేయించాలన్నారు. ఈ మూడు నెలలు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించిన పోషణ్ పక్షోత్సవాల్లో కలెక్టర్ మాట్లాడారు. మంచి ఆహార అలవాట్లను చేసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ శ్రీనివాస్, ఎస్ఈ మల్లేశం, ఈఈ మాణిక్యరావు, ఎస్‌పీడీసీఎల్ డీఈ నాగేశ్వర్‌రావు, మండల ప్రత్యేక అధికారి అప్పయ్య, డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా, తహసీల్దార్ రవీందర్ ఉన్నారు.

చేపల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి

నీటిని రీసైక్లింగ్ చేయాలి ■ జిల్లా మత్స్య శాఖ అధికారి అవినాశ్

భూపాలపల్లి రూరల్, మార్చి 22: వేసవిలో చేపల పెంపకంలో జాగ్రత్తలు పాటిస్తే ఆర్థిక నష్టం ఉండదని జిల్లా మత్స్య శాఖ అధికారి అవినాశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల అధిక ఉష్ణోగ్రతతో జిల్లాలోని పలుచోట్ల చెరువుల్లో చేపలు మృతి చెందాయని తెలిపారు. మత్స్యకారులు తమ పరిధిలోని చెరువులు, కుంటల్లో నీటిమట్టం తగ్గితే త్వరగా చేపలు పట్టుకోవాలని సూచించారు. చెరువులో నీటి నాణ్యత, లోతు, విస్తీర్ణం, చేపల కదలికలను రోజూ గమనిస్తూ ఉండాలని, ఉదయాన్నే చేపలు చెరువు పైభాగాన నోరు తెరిచి తిరుగుతూ ఉంటే ఆక్సిజన్ కొరత ఉందని గమనించాలని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో చెరువులో నీరు పెట్టడం, అది సాధ్యం కాకుంటే పెద్దగా పెరిగిన చేపలను పట్టుకుని అమ్ముకోవాలని సూచించారు. చెరువులోని నీటి నాణ్యత తగ్గితే సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుంచి 250 కేజీల వరకు చెరువులో చల్లితే నీటి నాణ్యత మెరుగుపడి ప్రాణవాయువు పెరిగి ఉదయజని సూచికను అదుపులో ఉంచవచ్చని పేర్కొన్నారు. చెరువుల్లో మొక్కలను తొలగించాలని, లేకుంటే రాత్రి వేళల్లో కార్బన్ డయాక్సైడ్ విడుదలై చేపలు చనిపోతాయని వివరించారు. వ్యాధితో చేపలు చనిపోతే వెంటనే వాటిని దూరంగా కాల్చివేయాలని, ఆక్సిజన్ పెంచుకోవడానికి చెరువులోని నీటిని మోటర్ల ద్వారా రీసైక్లింగ్ చేసుకోవడం శ్రేయస్కరమని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

ములుగు రూరల్/వెంకటాపూర్, మార్చి 22: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని మానుకోట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. శుక్రవారం ములుగులో నియోజకవర్గ స్థాయి ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ పరిపాలన చూసి తాను బీజేపీలో చేరి ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు. మోసపూరిత ప్రకటనలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ ఇచ్చిన హామీలను సరైన రీతిలో అమలు చేయడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, డాక్టర్ ప్రహ్లాద్, దేవిలాల్, కృష్ణవేణినాయక్, భాస్కర్‌రెడ్డి, రాజునాయక్ పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్ప ఆలయంలో మాజీ ఎంపీ సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, గరికపాటి మోహన్‌రావు పూజలు చేశారు. ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ వారికి పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందించారు. బీజేపీ నాయకులు బలరాం, ప్రహ్లాద్, కృష్ణవేణినాయక్, జవహర్‌లాల్, కారుపోతుల యాదగిరి, రామ్మోహన్‌రావు, నాగేశ్వర్‌రావు, వీరస్వామి, రాజూనాయక్ పాల్గొన్నారు.

వెంకటాపూర్: రామప్పలో పూజలు చేస్తున్న సీతారాంనాయక్, ధర్మారావు